# సత్యత యొక్క శక్తి.....26-12-84

సత్యమైన తండ్రి, టీచర్ మరియు సద్గురువు తన సత్యమైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

సర్వశక్తివంతుడైన బాబా ఈరోజు విశేషంగా రెండు శక్తులను చూస్తున్నారు. 1.రాజ్యశక్తి. 2.ఈశ్వరీయ శక్తి. రెండు శక్తులకు ఇప్పుడు సంగమయుగంలో విశేష పాత్ర నడుస్తుంది. రాజ్యశక్తి అలజడిలో ఉంది. ఈశ్వరీయ శక్తిని సత్యతాశక్తి అంటారు. ఎందుకంటే ఇచ్చేటటువంటి వాడు సత్యమైన తండ్రి, శిక్షకుడు, సద్గురువు. అందువలన సత్యతాశక్తి సదా శ్రేష్టమైనది. సత్యతాశక్తి ద్వారా సత్యయుగం, సత్య ఖండం స్థాపన చేస్తున్నారు. సత్యం అంటే అవినాశీ మరియు సత్యాన్ని కూడా సత్యం అంటారు. సత్యం అవినాశీ కూడా. కనుక సత్యత శక్తి ద్వారా అవినాశీ వారసత్వం, అవినాశీ పదవి పొందే చదువు. అవినాశీ వరదానం పొందారు. ఈ ప్రాప్తి నుండి ఎవరు వైదొలగలేరు. సత్యతాశక్తి ద్వారా మొత్తం విశ్వం మీ సత్యతాశక్తి ఆత్మలకు భక్తి మార్గం ఆది నుండి అంతిమం వరకు మహిమ మరియు పూజ చేస్తుంది. అంటే మహిమ, పూజ కూడా అవినాశీ సత్యం అవుతుంది. సత్ అంటే సత్యం. అన్నింటికంటే మొదట ఏమి తెలుసుకున్నారు? మిమ్మల్ని మీరు ఆత్మగా తెలుసుకున్నారు. సత్య బాబా యొక్క సత్య పరిచయం తెలుసుకున్నారు. ఈ సత్య గ్రహింపు ద్వారా, సత్య జ్ఞానం ద్వారా సత్యతాశక్తి స్వతహాగానే వచ్చింది. ఇచ్చేవారు కూడా సత్యం, సత్యం గ్రహించారు. ప్రాప్తి స్వతహాగానే సత్యంగా లభించింది. సత్యతాశక్తి ద్వారా అసత్యరూపీ అంధకారం, అజ్ఞానం రూపీ అంధకారం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. అజ్ఞానం సదా అసత్యంగా ఉంటుంది. జ్ఞానం సత్యమైనది. అందువలనే భక్తులు బాబా మహిమలో కూడా " సత్యం, శివం, సుందరం" అంటారు. సత్యతాశక్తి సహజంగానే ప్రకృతి, మాయపై విజయం పొందేలా చేస్తుంది. సత్య బాబా పిల్లలం కనుక సత్యతాశక్తి ఎంత ధారణ చేసాము అని మిమ్మల్ని మీరు అడగండి.

సత్యతాశక్తికి గుర్తు వారు సదా నిర్భయంగా ఉంటారు. మురళీలో విన్నారు కదా? అంటే సత్యతాశక్తివారు సదా నిశ్చింతా చక్రవర్తులుగా ఉన్న కారణంగా, నిర్భయంగా అయిన కారణంగా సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు. ఎక్కడ భయం, చింత ఉంటుందో అక్కడ సంతోషంలో నాట్యం చేయలేరు. మీ బలహీనతల చింత కూడా ఉంటుంది. మీ సంస్కారాలు లేక సంకల్పం బలహీనంగా ఉంటే సత్యమార్గమయిన కారణంగా మీ బలహీనత చింత తప్పకుండా నడుస్తుంది. బలహీనత మనస్సు స్థితిని అలజడిలోకి తీసుకువస్తుంది. ఎంత దాచినా లేక కృత్రిమంగా, అల్పకాలిక సమయప్రమాణంగా, పరిస్థితి ప్రమాణంగా బయటకు నవ్వుతూ కనిపించినా కానీ సత్యతాశక్తి స్వయం తప్పకుండా అనుభవం చేసుకుంటుంది. బాబా దగ్గర మరియు తమకి తాము దాచుకోలేరు. ఇతరుల దగ్గర దాస్తారు. సోమరితనంతో తమకి తాము అర్థం చేసుకుంటూ కూడా అలా నడుస్తుంటే " సత్యతాశక్తి ద్వారా మనస్సుతో అలజడి రూపంలో ఉదాశీనరూపంలో, వ్యర్థ సంకల్పాల రూపంలో తప్పకుండా వస్తుంది. ఎందుకంటే సత్యత ముందు అసత్యత నిలువ లేదు. ఎలా అయితే భక్తి మార్గంలో సాగరం మధ్యలో సర్పం మరియు సర్పంపై నాట్యం చేస్తున్నట్లుగా చూపిస్తారు కదా! అది సర్పమే కానీ, సత్యతాశక్తి ద్వారా సర్పం కూడా నాట్యం చేసే వేదిక అయ్యింది. ఎటువంటి భయానక పరిస్థితి అయినా మాయ వికారరూపం అయినా, సంబంధ సంపర్కాలలో అలజడి చేసేవారైనా, వాయుమండలం ఎంత కఠినంగా ఉన్నా కానీ సత్యతాశక్తి ఆత్మలు వీటన్నింటినీ


Created by Universal Document Converter

సంతోషంతో నాట్యం చేసే వేదికగా చేసుకుంటారు. ఈ చిత్రం ఎవరిది? మీ అందరిదీ కదా? అందరూ కృష్ణుడు అయ్యేవారు కదా! దీనిలో చేతులు ఎత్తుతారు కదా? రాముని చరిత్రలో ఇలాంటి విషయాలు ఉండవు. వారికి ఇప్పుడిప్పుడే వియోగం, ఇప్పుడిప్పుడే సంతోషం. కనుక కృష్ణునిగా అయ్యే ఆత్మలు అలా స్థితిరూపీ వేదికపై సదా నాట్యం చేస్తుంటారు. ఏ ప్రకృతి లేక మాయ లేక వ్యక్తి, వైభవం వారిని చలింపచేయదు. మాయనే తమ వేదికగా లేక శయ్యగా చేసుకుంటారు. ఇది కూడా చిత్రం చూసారు కదా! సర్పాన్ని శయ్యగా చేసుకున్నాడు అంటే విజయీ అయ్యాడు. సత్యతాశక్తివారు ఎప్పుడూ మునిగిపోరు. సత్యతానౌక అలజడి ఆట ఆడిస్తుంది. కానీ మునిగిపోదు. అలజడి కూడా ఆటలా అనుభవం చేయిస్తుంది. ఈ రోజుల్లో ఆట కూడా పైకి క్రిందకి చలించేలా తయారు చేస్తున్నారు కదా? అది పడిపోవటమే కానీ ఆట కారణంగా విజయం అనుభవం చేసుకుంటారు. ఎంత అలజడి ఉన్నా కానీ ఆట ఆడేవారు నేను విజయం పొందాను అని అనుభవం చేసుకుంటారు. ఇలా సత్యతాశక్తి అంటే విజయీ వరదానిగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? మీ విజయీస్వరూపం సదా అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ ఇప్పటి వరకూ ఏదైనా అలజడి లేదా భయం ఉండే సత్యతతో పాటూ ఇప్పుడు అసత్యత కూడా మిగిలి ఉంది. అందువలన అలజడిలోకి తీసుకువస్తుంది. సంకల్పం, దృష్టి, వృత్తి, మాట మరియు సంబంధం, సంపర్కంలో సత్యతా శక్తితో అచంచలంగా ఉన్నానా అని పరిశీలించుకోండి. ఈ రోజు కలుసుకునేవారు చాలామంది ఉన్నారు. అందువలన ఈ సత్యతాశక్తిపై బ్రాహ్మణ జీవితంలో ఎలా విశేష సంపన్నంగా నడుస్తారు? దాని విస్తారం ఇంకోసారి వినిపిస్తాను.

డబల్ విదేశీయులకు క్రిస్‌మస్? బ్రాహ్మణ పిల్లలకు సంగమయుగం అంతా జరుపుకునే యుగం. కనుక రోజూ నాట్యం చేయండి. పాడండి. సంతోషంతో జరుపుకోండి. కల్పం లెక్కలో సంగమయుగం కొద్దిరోజుల లెక్క కదా! అందువలన సంగమయుగం ప్రతి రోజు ఉన్నతమైనది.

సత్యతాశక్తి స్వరూపాత్మలకు, సత్యబాబా ద్వారా వరదానం లేదా వారసత్వం తీసుకునేవారికి, సదా సత్యతాశక్తి ద్వారా విజయీ ఆత్మలకు, సదా ప్రకృతిజీత్, మాయాజీత్, సంతోషంలో నాట్యం చేసేవారికి, ఈ విధమైన సత్యమైన పిల్లలకు, సత్య తండ్రి, శిక్షకుడు మరియు సద్గురువు యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## క్రొత్త సంవత్సరంలో అవ్యక్త బాప్‌దాదా యొక్క మహావాక్యాలు.....31-12-84

నవయుగ పరివర్తకుడు, సదా కళ్యాణకారి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలు సాకారరూపంలో లేదా ఆకారరూపంలో క్రొత్తయుగం, క్రొత్త జ్ఞానం, క్రొత్త జీవితాన్ని ఇచ్చే బాప్‌దాదాతో క్రొత్త సంవత్సరం జరుపుకునేటందుకు ఈ ఆత్మిక ఉన్నతమైన మరియు పవిత్రమైన క్రొత్త సభలో ఉపస్థితులై ఉన్నారు. బాప్‌దాదా దగ్గరికి పిల్లలందరి మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు మరియు పరివర్తన చేసే ప్రతిజ్ఞల యొక్క శుభసంకల్పం, శుభభావనలు, శుభకామనలు చేరుకున్నాయి. బాప్‌దాదా కూడా సర్వ క్రొత్త


Created by Universal Document Converter